ఆలయాన్ని సందర్శించి శివుడిని దర్శించుకున్న మల్కాజిగిరి న్యాయమూర్తి.

మల్కాజిగిరి,ఫిబ్రవరి26, (ప్రజా కలం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి వియ్యాపు వరుణ్ తేజు పరమశివుడు దర్శనార్థం నేరడమేట్ ప్రధాన రోడ్డులో ఉన్నటువంటి శ్రీ అన్నపూర్ణ సాహిత కాశి విశ్వనాథ దేవస్థానాన్ని దేవుడి దర్శనార్థం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సాధర స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి గర్భగుడిలోకి ఆహ్వానించి దేవుడి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు న్యాయమూర్తి అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వాహకులు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తా

మల్కాజిగిరి,ఫిబ్రవరి26(ప్రజా కలం ప్రతినిధి)

మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానని నేషనల్ రైట్స్ మూవ్మెంట్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ చైర్పర్సన్ షాబుద్దీన్ అన్నారు.నేషనల్ రైట్స్ మూవ్మెంట్ హ్యూమన్ రైట్స్

తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా షాబుద్దీన్ నియమితులయ్యారు.ఈ మేరకు నాచారంలో కార్యాలయాన్ని నేషనల్ చైర్మన్ ఇండియా రాజేష్ కన్న ప్రారంభించి అనంతరం షాబుద్దీన్ కి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శాబుద్దిన్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నియమించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు.ప్రతి ఒక్కరు తమ హక్కులు విధులను తెలుసుకోని జీవించాలన్నారు.మానవ హక్కులకు భంగం కలిగితే సమస్యలు తీర్చడానికి తమ అసోసియేషన్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు నూర్జహాన్ బేగం,మహమ్మద్ సాహిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్

మల్కాజిగిరి,ఫిబ్రవరి26, (ప్రజా కలం ప్రతినిధి)

మహాశివరాత్రి పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న దేవాలయంలో బుధవారం పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి

ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు నాయకులు మేకల రాము యాదవ్,బైరు అనిల్మల్లన్న గుడి కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి మెంబర్ బొంతు శ్రీదేవియాదవ్ గౌడ్ ను సన్మానించిన శివకుమార్

మల్కాజిగిరి,ఫిబ్రవరి26, (ప్రజా కలం ప్రతినిధి)

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యురాలుగా జీహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సతీమణి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పండాల శివకుమార్ గౌడ్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవును రెడ్డికాలనీలోని ఆమే నివాసంలో మార్యదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిక్షరిస్తూ అందరికి అందుబాటులో ఉండే బొంతు శ్రీదేవియాదవ్ ను స్టాండింగ్ కమిటి మెంబర్ నియమించడం అభినందనీయమని శివకుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మేడ్చల్ మర్కెట్ కమిటి డైరెక్టర్ నాగిళ్ల బాల్రెడ్డి, నాయకులు నారెడ్డి రాజేశ్వర్రెడ్డి,బత్తుల శ్రీకాంత్ యాదవ్,గోపాల్ యాదవ్, వేనుగంటి విజయ్ కుమార్,బత్తిని పరుశరాంగౌడ్ పాల్గొన్నారు.

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు

యాచారం,ఫిబ్రవరి 26 (ప్రజా కలం):-

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఆలయాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.యాచారం మండలంలోని గున్గల్,నంది వనపర్తి గ్రామాల్లోని శివాలయాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి.ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిటకిటలాడాయి.అనంతరం గడ్డమల్లాయ గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు.నిత్య జీవితంలో వారానికి ఒక్కసారైనా దేవాలయాల్లో గడపాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో గడ్డ మల్లయ్య గూడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇక్కే శరమంద,మాజీ సర్పంచ్ ఇక్కె మల్లేష్,యార అశోక్,ఆచ్చన యాదయ్య,యార జంగయ్య,పాండు రంగారెడ్డి,బీరప్ప,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి -మల్ రెడ్డి రాంరెడ్డి

ఎల్బీ.నగర్, ఫిబ్రవరి26(ప్రజా కలం)

మహా శివరాత్రి సందర్భంగా రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి ఎల్బీనగర్ నియోజక వర్గంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరమశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం ఏఎంసి డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జేబీ గౌడ్, అరుణ్, భాను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి

పాశ్చాత్య వైద్యంలో పట్టాపొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి. (కాదంబిని గంగూలీ కూడా అదే సంవత్సరం అనగా 1886 లో ఆనందీబాయి తర్వాత పట్టాపొందారు.) ఈ గుర్తింపు పొందిన మొదటి హిందూ మహిళ కూడా ఈమే. అమెరికాలో అడుగుపెట్టిన తొలి హిందూ మహిళ కూడా ఈమేనని భావించబడుతున్నది. ఈమె జన్మదినాన్ని పురస్కరించుకొని 2018 లో గూగుల్ తన డూడుల్ ని పెట్టింది. ఆనందీబాయి పూణే (మహారాష్ట్ర) లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబ లో జన్మించారు. ఈమెకు తల్లితండ్రు లు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకుంది. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీ బాయి అని పేరు పెట్టాడు." సెరంపోర్ కాలేజ్'' హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలనుకుంటుందో వెల్లడించింది. అనందీబాయి ఆమెభర్త అనుభవించిన హింస గురించి తన ఉపన్యాసంలో వివరించింది. భారతదేశం లో హిందూ మహిళావైద్యురాళ్ల అవసరం గురించి వివరించింది. అలాగే ఆమె భారతదేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించింది. అయితే తాను క్రైస్తవమతాన్ని స్వీకరించనని మాత్రం వత్తిపలికింది. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు అందుకున్నది. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపాడు. భర్తకు అమెరి కాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్ళింది. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్యవిద్యాభ్యాసానికి అమెరికాలో కాలు పెట్టింది ఆమె తీవ్ర ఆరోగ్యసమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నతవిద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ ఎగ్జామ్స్ వ్రాసింది. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. భారతదేశానికి తిరుగుప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది.

నౌకాలో ప్రయా ణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్సచేడానికి నిరాకరించడా నికి కారణం ఆమె " బ్రౌన్ వుమన్ " కావడమే. 1886 చివరిభాగంలో, ఆనందిబాయి భారతదేశానికి తిరిగివచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమెను కొల్హాపూర్ సంస్థానానికి చెందిన వైద్యురాలిగా నియమించింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్యశాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించిందికలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధపడింది. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్యనిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్సచేయడానికి నిరాకరించాడు. భారతదేశానికి తిరిగివచ్చిన ఒక్క సంవత్సరంలోపుగానే ఆమె ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరు.ప్రాయంలో అకాలమరణం చెందారు.

ఫ్యూచర్ సీటీ కోసం పక్కా కసరత్తు

హైదరాబాద్ : హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ల వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీ గా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఏండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్ లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది సీఎం ఆలోచన. ఈ ఆలోచనలు వాస్తవరూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇవాళ ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకై జరుగుతున్న సర్వే పనులను మెట్రో ఎండీ తన క్షేత్రస్థాయి పర్యటనలో పరిశీలించి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకొని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు.శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, అది ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా అక్కడ బహదూర్ గుడా లో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గూడ, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు.రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ వారు 100 మీటర్లు (328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించబడిందని, ఈ కేటాయించబడిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ 'ఎట్ గ్రేడ్' (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాలమైన రోడ్ మధ్యలో అదే లెవెల్ లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారికి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్ లో నిర్మించబోయే మెట్రో కి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను డాక్టర్ వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఈ రోజు ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని అయన చెప్పారు. వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందని.. ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న మౌలిక వసతుల ప్రాజెక్టులతో హైద్రాబాద్ కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెట్రో ఎండీ అన్నారుఏవిధంగా అయితే ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేశామో, అదే విధంగా ఈ ప్రణాళికలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్ఎండీఏ, టీజీఐఐసి, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని ఆయన అన్నారు. నార్త్ సిటీ లోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. క్షేత్ర పరిశీలనలో సంబంధిత ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం..

మడకశిర : సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలోని పావగడ రోడ్డు నందు గల పెట్రోల్ పంపు సమీపాన కర్ణాటక రాష్ట్రమైన బళ్లారి నుండి హిందూపురం కులోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి లారీ మొత్తం డివైడర్ పైకి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలోలారీ మొత్తం పూర్తిగా డామేజ్జరిగినది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. మరిన్ని పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదం లో తల్లికూతుర్లు మృతి

గుంటూరు : గుంటూరు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కూతురు మృతి చెందారు. గుంటూరు గోరంట్ల చిల్లిస్ రెస్టారెంట్ వద్ద ఘటన జరిగింది. రోడ్డు క్రాస్ చేస్తున్న వాహనాన్నిలారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో సంఘటన స్థలంలోనే తల్లి కూతురు చెందారు. నల్లపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతులు వింజమూరు నాగలక్ష్మి (38), కుమార్తె చరణ్య (14) గుంటూరు అడవి తక్కెలాపాడు టిడ్కో అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నట్లు గుర్తుంచారు. మృతదేహాలను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

యువకుడి దారుణ హత్య

అదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ యువకుడు దారుణ హత్య కు గురయ్యాడు.మార్కెట్ యార్డ్ వెనకాల ఇందిరా నగర్ లో రవితేజ(30) అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆధారాలు సేకరిస్తున్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్పీ జీవన్ రెడ్డి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించారు. మృతుడు క్రాంతి నగర్ వాసిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

ఎక్స్ సర్వీస్ మెన్ ఇంటిలో చోరీ

తిరుపతి : తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ పురం పంచాయతీ మిలిటరీ కాలనీలో ఒక మాజీ సైనికుడి ఇంట్లో చోరీ జరిగింది.8 గ్రాముల బంగారం,850 గ్రాముల వెండి నగలు అపహరించారు. బాధితుడు జగదీష్ నాయుడు మూడు రోజుల క్రితం చిత్తూరు లో బంధువుల వేడుక కు వెళ్లింది. సోమవారం రాత్రి ఇంటికి రాగా తలుపులు బద్దలు కొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు పోలీసులకు సమాచారం అందించారు. క్లూస్ టీం చేరుకొని ఆధారాలు సేకరించింది. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

వల్లభనేని వంశీ పై భూ కబ్జా కేసు

గన్నవరం : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పై భూకబ్జా కేసు నమోదయింది. గన్నవరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. గన్నవరం లో గాంధీ బొమ్మ సెంటర్ లో 10 కోట్లు విలువైన స్థలం కబ్జా పై కేసు నమోదు అయింది. హైకోర్ట్ న్యాయవాది సతీమణి సుంకర సీతామహాలక్ష్మి పేరిట ఉన్న స్థలం కబ్జా చేసినట్టు ఫిర్యాదు అందింది. వ్యవస్థీకృత నేరం క్రింద కేసు నమోదు చేయాలి అని ఫిర్యాదు అందింది. హైకోర్ట్ న్యాయవాది సతీమణి సీతా మహాలక్ష్మి వల్లభనేని వంశీ తో పాటు మరో 15 మంది పై ఫిర్యాదు చేసింది. ఆ రోజు స్థలం కబ్జా పై ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఫిర్యాదు లో పేర్కొంది.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



శామీర్ పేట / ఫిబ్రవరి 26 (ప్రజా కలం ప్రతినిధి) :

శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. శామీర్ పేట మండలం, తూంకుంట మున్సిపల్, మూడు చింతలపల్లి మండలం లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. మండల కేంద్రం శామీర్ పేట శ్రీభవాణి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానర్చకులు గడియారం మురళిధరశర్మ ఆధ్వర్యంలో ఐదుగురు వేదబ్రహ్మణుల మంత్రోచరణల మధ్య స్వామి వారికి ఉదయం నుంచి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం స్వామివారి అలంకరణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వితరణ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఆలయం వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు పోలీసు బందోబస్తు చేపట్టారు. సాయంత్రం 4 గంటల నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారి దర్శించుకుని ఉపవాస దీక్షలను విరమించారు. రాత్రి 8 గంటలకు శ్రీభవాణిరామలింగేశ్వర స్వామి కళ్యాణం భక్తుల కోలాహాలం మధ్య నిర్వహిం చారు. రాత్రి జవహర్ నగర్ కు చెందిన సదాచారి భజన బృందం భజనలు చేయగా భక్తులు జాగరణ చేశారు.

ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తుర్కపల్లి, అలియాబాద్, లాల్ గడి మలక్ పేట, పొన్నాల్, బొమ్మరాశిపేట, తూంకుంట మున్సిపాలిటీ లోని దేవరయాంజాల్, తూంకుం టతో పాటు తూంకుంట శ్రీగాయత్రి మహాక్షేత్రంలోని ఉమామహేశ్వర స్వామికి ఆలయ వ్యస్థాపకులు డాక్టర్ ఎస్వీఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, మూడు చింతలపల్లి, ఉద్దమర్రి, కేశవరం, కొల్తూర్ లతో పాటు ఆయా గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపు కున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేపట్టి ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం శివయ్యను దర్శించుకుని ఉపవాస దీక్షను విరమించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆయా గ్రామాలలో ఆలయాల వద్ద బారులు తీరి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జగరణలో భాగంగా భక్తులు భజనలు చేశారు.

పోలింగ్ సామాగ్రి పంపిణీ పరిశీలించిన: కలెక్టర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా కలం)

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం సందర్శించారు. నిజామాబాద్ డివిజన్ కు సంబంధించి నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ పరిశీలించారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నిజాంపేట్, ఫిబ్రవరి 26 (ప్రజా కలం)

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు శివలింగానికి భక్తిశ్రద్ధలతో అభిషేకం

నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ మహాగణపతి స్వామివారికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు ఆలయ పూజారి సూరారం సందీప్ శర్మ నిర్వహించారు. రాత్రి 8 గంటల నుండి ప్రారంభమైన ప్రత్యేక పూజలు స్థానిక మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని శివలింగానికి అభిషేకము, విశేష పూజల నిర్వహించారు. ఈ ప్రాంతమంతా శివ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి సభ్యులు బోట్ల తిరుపతి, ధార్మోల్ శ్రీనివాసరావు, శరత్ రెడ్డి, సందీప్, గణపతి రావు, శ్రీ సాయి గౌడ్, వేముల శ్రీనివాస్, విజయ భాస్కర్ రెడ్డి, సాయి సుబ్బారావు, రాంపుల్లారెడ్డి, మహిళా నాయకులు పద్మ గౌడ్, బొట్ల సుజాత, జయంతి, రశ్విత, సునీత, రాజేశ్వరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓం నమ:శివాయ... హర హర మహాదేవ్... శంభో శంకర....

- నాదాలతో మారు మ్రోగిన శివాలయాలు

- భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా 'మహా శివరాత్రి' వేడుకలు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆయా మండలాలు, గ్రామాల్లో బుధవారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శివాలయాలను విద్యుత్ దీపాలతో పాటు టెంట్లు వేసి అత్యంత అందంగా ముస్తాబు చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు మహిళలు, చిన్నారులు, యువతీ, యువకులు, భక్తులు ఆలయాలను సందర్శించి శివలింగానికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్ని ఓం నమశ్శివాయ.. హర హర మహాదేవ.. శంభో శంకర.. నాదాలతో మారుమోగాయి. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు సాయంత్ర సమయాల్లో శివుడికి ప్రత్యేక పూజలు అనంతరం పండ్లను అల్పాహారంగా స్వీకరించారు. రాత్రివేళ శివాలయాల్లో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి శివ నామస్మరణలో మునిగితేలారు. శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణంలోని పండ్ల మార్కెట్ కొనుగోలుదారులతో కిక్కిరిసింది. పండ్ల ధరలు మాత్రం ఆకాశాన్ని అంటాయని చెప్పవచ్చు. అయినా తప్పని పరిస్థితుల్లో ప్రజలు పండ్లను కొనుగోలు చేశారు.

పట్టణంలోని నీలకంఠేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు....

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పూజారి జంగం సంగప్ప, నీలకంఠప్ప ల ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలకు ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఉదయం నుండి భక్తులు ఆలయంలోని శివలింగానికి అభిషేకాలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. భక్తుల రాకతో నీలకంఠేశ్వరాలయ పరిసర ప్రాంతాలను కిక్కిరిసిపోయాయి. చాలామంది యువత, భక్తులు శివ లింగాన్ని దర్శించుకుని 108 ప్రదక్షిణలు పూర్తి చేశారు. నీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఉపవాసంతో ఆలయానికి విచ్చేసిన భక్తులకు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఉచితంగా పండ్ల పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

తుర్కపల్లి, ఫిబ్రవరి 26(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రంలో పాటు వేల్పుపల్లి, పల్లె పహాడ్, గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాల్లో బుధవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద బ్రాహ్మణులు వేద మంత్ర చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శివపార్వతుల పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేల్పుపల్లి గ్రామంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, గుడిపాటి విజయసింహారెడ్డి, గుడిపాటి అమరసింహారెడ్డి, గుడిపాటి కరుణాకర్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ,గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

త్రిలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 26 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామ శివారులో గల త్రిలింగ రామేశ్వరాల యంలో కొలువుదీరిన శివలింగానికి బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల నత్య నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా వారు ఆలయంలోని శివలింగానికి పలు రకాల అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పిల్లా పాపలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించేలా చూడాలని మహా శివుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి దంపతులు, తదితరులు ఉన్నారు.

నేడే గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 26 ప్రజా కలం ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరగనుంది. మండల వ్యాప్తంగా మొత్తం 800 మంది గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. పోలింగ్కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటర్లు పోలింగ్లో పాల్గొని తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు కోవాలని వారు కోరారు. ప్రచార సమయం ముగియడంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఆయా పార్టీల శ్రేణులు విశేషంగా కృషి చేస్తున్నాయి.

మర్పల్లి శివాలయానికి మైక్ డొనేట్ చేసిన యువ నాయకుడు చక్రపాణి

ప్రజా కలం ప్రతినిధి మెదక్ ఫిబ్రవరి 25 మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని మర్పల్లి శివాలయం కు రేగోడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు చెన్నయ్య గారి నర్సింలు మాజీ సర్పంచ్ రేగోడు తనయుడు చెన్నయ్య గారి చక్రపాణి శివాలయం కు అలారం అనగా టైం చెప్పే మైక్ డొనేట్ చేశారు వారికి మర్పల్లి గ్రామ పెద్దలు చిన్నలు శివ స్వాములు పూజారి నాగయ్య స్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయంలో భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు శివునికి అభి షేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు వచ్చినటువంటి భక్తులకు ఆలయ సమీపంలో ఉపవాసం ఉన్న భక్తులకు పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మర్పల్లి గ్రామ పెద్దలు చిన్నలు ఉన్నారు



భూ లక్ష్మమ్మ కు అభిషేకాలు చేసిన భక్తులు

ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 26 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులోని భూ లక్ష్మమ్మ నాగదేవత ఆలయంలో బుధవారం మహాశివ రాత్రి సందర్భంగా ఉపవాస దీక్షతో ఉన్న భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు వచ్చినటువంటి భక్తులకు కుటుంబ సభ్యుల పేర్లు గోత్రనామాలతో అర్చనలు చేసిన ఆలయ అర్చకులు మట్టం అడివయ్య స్వామి ఈ కార్యక్రమంలో భక్తులు ఉన్నారు

సీసీ రోడ్డు పనులు చేపట్టేది ఎన్నడో?

- మంజూరైనా నేటికీ ప్రారంభం కాని సీసీ రోడ్డు పనులు
- రంజాన్ కి మిగిలింది 3 రోజులే..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా కలం)

నగరంలోని ముంతాజ్ నగర్‌లోన గల డ్రైవర్స్ కాలనీలోని డివిజన్ నెం.(12)లో, మస్జీద్ ఎ మహమూద్ ఎదురుగ బిటి రోడ్డు వేయడానికి 3 ఎన్ల క్రితం రోడ్డు మంజూరు చేశారు. కానీ మహమూద్ మసీదు నుంచి నాజ్ మసీదు వరకు రోడ్డు మంజూరైనా పనులు నేటి వరకు ప్రారంభం కాలేదు. సరైన రహదారి లేకపోవడంతో వీధి ప్రజలు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రోడ్డు నుండి నమాజ్‌కు వెళ్లే వారు కూడా చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. చుట్టుపక్కల ఉన్న 17 మసీదులను శుభ్రపరిచే పని ఇంకా ప్రారంభం కాలేదు. ఇంకా రంజాన్ మాసానికి ఇంకా 3 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ప్రతీ మసీదు దగ్గర శుభ్రపరిచే పనిని త్వరగా ప్రారంభిం చాలని డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని పరిశీలించి, మంజూరైనా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించక పోయినా కనీసం అన్ని మసీదుల దగ్గర మొరం మట్టి/ఇసుకనైనా మంజూరు చేయలని ముంతాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,షేక్ ఎ జాజ్ మరియు డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

శ్రీ భవాని శంకర స్వామి వారి కళ్యాణంలో మంగళ సూత్రాన్ని చూపుతున్న వేద పండితులు

కళ్యాణం..కమనీయం...

- అంగరంగ వైభవంగా శ్రీ భవానీ శంకర స్వామి వారి కళ్యాణం
- స్వామి వారి కళ్యాణనికి పట్టు వస్త్రాలు సమర్పించిన రేపాక ప్రదీప్ రెడ్డి దంపతులు

స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న ప్రదీప్ రెడ్డి దంపతులు

వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజాకలం:

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవాని శంకర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఒంటి గంటకు శ్రీ భవానీ శంకర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణోత్సవంలో గ్రామానికి చెందిన రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.వేద వండితులు సేనాపతి వెంకట రమణచార్యులు,గోవర్ధన, శ్రీకాంత్ శేషా చార్యులు లచే మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాలు, డప్పుచప్పులు,సన్నాయి మేళాలతో స్వామివారి కళ్యాణం జరిగింది.ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని స్వామి అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించుకున్నారు. అనంతరం శివాలయం శివనామ స్మరణతో మారుమోగింది..ఈ ఈ కార్యక్రమంలో గుర్రం సంయుక్త లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచి రేపాక అరుంధతి,మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,ఆలయ చైర్మన్ చెవ్వ బిక్షవతి,రేపాక నందీప్ రెడ్డి,దేశబోయిన సూర్యనారాయణ,పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య, మాద శంకర్ గౌడ్,పంతంగి రాజు,రావి శ్రీనివాస్ రెడ్డి,రేపాక శ్రీనివాస్ రెడ్డి,దేశబోయిన బాలస్వామి,మహ్మద్ జానీ, చెవ్వ అశోక్,బందారపు ఆంజనేయులు,మర్క యాదయ్య,నిరికొండ జహంగీర్,కందుల మహేష్,నల్లమాన ధనుంజయ్,బద్దం నర్సింహ,పంతంగి వేంకటేష్,శ్రీను,ఉపేంద్ర చారి, శ్రీనివాస్,శివ స్వాములు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి

- మార్చి 1 న ఓయూలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ.
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.

హైదరాబాద్, ఫిబ్రవరి26,(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఓయూ గెస్ట్ హౌస్ లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎం ఎస్ ఎఫ్) అత్యవసర సమావేశానికి ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ "ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టీస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు.వివిధ కులాలను గ్రూప్ లలో చేర్చే అంశంలో మరియు వివిధ గ్రూప్ లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని అన్నారు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని అన్నారు.గ్రూప్ -1 లో ఉన్న మన్నె ,పంబాల కులాలను గ్రూప్ -3లో చేర్చాలని డిమాండ్ చేశారు.గ్రూప్-2 లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు.అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9శాతం రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12 శాతం రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11 శాతం రిజర్వేషన్ వస్తాయని అన్నారు.కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను,హేతుబద్ధతను పాటించలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని అన్నారు.అందులో భాగంగా ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీరుల సంస్మరణ సభను మార్చి 1న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కలశాలలో నిర్వహిస్తున్నామని,ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు.కావున మాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బోర్ర బిక్షపతి మాదిగ,ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ,జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామరపు శ్రీనివాస్ మాదిగ,రాష్ట్ర కార్యదర్శి దుప్పేల్లి అనీల్ మాదిగ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు యేడవెల్లి అజయ్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులు ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ,సంక్షేమ హాస్టళ్ల ఇన్చార్జి మంద అనీల్ మాదిగ,సైఫాబాద్ పీజీ కాలేజి నాయకుడు బన్నీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- సంగెం భీమలింగం వద్ద
శివ లింగానికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఫిబ్రవరి 26 ప్రజాకలం:మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సంగెం శ్రీ భీమలింగేశ్వర స్వామి,కంచనపల్లి శ్రీ కాశీ విశ్వేరస్వామి,రెడ్లరేపాక శ్రీ భవాని శంకర స్వామి,శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వేములకొండపై శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి, ప్రొద్దటూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి,వులిగిల్ల శ్రీ రామలింగేశ్వర స్వామి, సుంకిశాల శివాలయాల్లో మహాశిరాత్రి సర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. శివాలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మారుమోగాయి. సంగెం శ్రీ భీమలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.కంచనపల్లి శ్రీ కాశీవిశ్వేర స్వామిని చందువట్ల వెంకటేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేములకొండ శ్రీ పార్వతి సమేత పంచముఖ రామలింగేశ్వరస్వామి శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాశిరాత్రి వేడుకల సందర్భంగా భక్తులకు మత్స్యాద్రిపై అన్నదానం నిర్వహించారు.

భూ సేకరణ పై గ్రామ సభ, నష్ట పరిహారం అపోహల నివృత్తి



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From, The Additional Collector, Rev./ Administrator for Land Acquisition Project, NH-44, Hyderabad District.

To, The Asst. Commissioner of Police, Tirumalgiri, Kharkhana, Secunderabad.

Lr No. B/424/2024, Dated:22.02.2025

Sub:- Land Acquisition – Hyderabad District – Construction of Elevated Corridor from Paradise Junction to Dairy Farm Road on NH-44 - Land Acquisition in the Village of Bolakpur of Secunderabad Mandal & Bowenpally, Seetharampur, Thokatta villages of Thirumalgiherry Mandal of Hyderabad District and Cantonment Villages- Requisition Received – Notification in Form -VI Approved & Published – Conduct of GramaSabha / Public hearing – request for arrangement of bandobastu - Reg.

Ref:- 1) G.O.Ms.No.139, Revenue (JA & LA) Department, Dt: 20-08-2015.
2) Jt. Metropolitan Commissioner, HMDA, Lr.No.221/5/HMDA/DEV-II/E.C./2024, dated.15.03.2024.
3) Estate Officer, HMDA, Lr.No.B5/254/LA/2024, dated.25.05.2024.
4) Proceedings of the District Collector, Hyd. No.B2/36/2024, dated.20.07.2024.
5) Proceedings of the District Collector, Hyd. No.B2/36/2024, dated.29.08.2024.
6) Meeting instructions held at HMDA, dated.20.11.2024.
7) Preliminary Notification approved by the District Collector, Hyderabad, dated.20.11.2024.
8) Note approved by the Administrator, R&R scheme for LA for NH-44, dated.15.02.2025.

<<>>

I invite your kind attention to the references cited, vide reference 3rd cited, the Preliminary Notification in Form-VI, U/s 11(1) of Act 30/2013 has been published in English Daily (Times of India) and Telugu Daily (Sakshi) on 20.01.12.2024 in respect of lands situated at Bowenpally, Seetharampur, Thokatta villages of Thirumalgiherry Mandal of Hyderabad District and Cantonment Villages proposed for Construction of Elevated Corridor from Paradise Junction to Dairy Farm Road on NH-44.

Further, enjoyment survey was conducted to identify eligible beneficiaries to pass Rehabilitation and Resettlement package to the affected persons in elevated corridor project in NH-44. Further, as per the section 16(5) and rule 22(3) of Act 30 of 2013 it is scheduled to conduct Gramasabha / public hearing in the following villages as detailed below:

Sl. No.	Mandal	Villages covered	Venue	Date	Timings
1	Tirumalgiri	Thokatta, Seetharampur & Bowenpally.	Chinna Thokatta Community Hall, beside Anantaiha Timber Depot, SN Colony, Tirumalgiri Mandal.	27.02.2025	11-30 AM

In view of the above, it is requested to provide bandobastu for maintenance of Law & Order in the premises.
Yours faithfully,
For Additional Collector, Rev./ Administrator for Land Acquisition Project, NH-44, Hyderabad District.
Copy submitted to the Collector, Hyderabad District for favour of kind information.
Copy to Station House Officer, Bowenpally for taking necessary action.

కంటోన్మెంట్: ఫిబ్రవరి26 ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టనున్న ఎన్ హెచ్ 44లో ప్యారడైజ్ జంక్షన్ నుండి డైరీ ఫామ్ రోడ్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులు పై బోయిన్ పల్లి సంజీవయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో భూ నిర్వాసితులతో నేడు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అదనపు కలెక్టర్,భూ సేకరణ ప్రాజెక్ట్ నిర్వాహకుడు (అడ్మినిస్ట్రేటర్)నేషనల్ హైవే భూసేకరణ పై బాధితులతో గ్రామసభ ను నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ ఉన్నత అధికారులు తెలిపారు. ఈసమావేశంలో నేషనల్ హైవే 44 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,తిరుమలగిరి తాసిల్దార్,రెవిన్యూ సిబ్బంది పాల్గొని ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం లో భూమిని కోల్పోతున్న భూ నిర్వాసితులు అనుమానాలను నివృత్తి చేస్తామని భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్... తెలియజేశారు.



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

From, The Additional Collector, Rev./ Administrator for Land Acquisition Project, NH-44, Hyderabad District.

To, The Tahsildar, Tirumalgiri Mandal.

Lr No. B/424/2024, Dated:22.02.2025.

Sub:- Land Acquisition – Hyderabad District – Construction of Elevated Corridor from Paradise Junction to Dairy Farm Road on NH-44 - Land Acquisition in the Village of Bolakpur of Secunderabad Mandal & Bowenpally, Seetharampur, Thokatta villages of Thirumalgiherry Mandal of Hyderabad District and Cantonment Villages – Requisition Received – Notification in Form -VI Approved & Published – Conduct of GramaSabha / Public hearing – Request for Logistics arrangement at the Venues - Reg.

Ref:- 1) G.O.Ms.No.139, Revenue (JA & LA) Department, Dt: 20-08-2015.
2) Jt. Metropolitan Commissioner, HMDA, Lr.No.221/5/HMDA/DEV-II/E.C./2024, dated.15.03.2024.
3) Estate Officer, HMDA, Lr.No.B5/254/LA/2024, dated.25.05.2024.
4) Proceedings of the District Collector, Hyd. No.B2/36/2024, dated.20.07.2024.
5) Proceedings of the District Collector, Hyd. No.B2/36/2024, dated.29.08.2024.
6) Meeting instructions held at HMDA, dated.20.11.2024.
7) Preliminary Notification approved by the District Collector, Hyderabad, dated.20.11.2024.
8) Note approved by the Administrator, R&R scheme for LA for NH-44, dated.15.02.2025.

<<>>

I invite your attention to the references cited, vide reference 3rd cited, the Preliminary Notification in Form-VI, U/s 11(1) of Act 30/2013 has been published in English Daily (Times of India) and Telugu Daily (Sakshi) on 20.01.12.2024 in respect of lands situated at Bolakpur of Secunderabad Mandal & Bowenpally, Seetharampur, Thokatta villages of Thirumalgiherry Mandal of Hyderabad District and Cantonment Villages proposed for Construction of Elevated Corridor from Paradise Junction to Dairy Farm Road on NH-44.

Further, enjoyment survey was conducted to identify eligible beneficiaries to pass Rehabilitation and Resettlement package to the affected persons in elevated corridor project in NH-44. Further, as per the section 16(5) and rule 22(3) of Act 30 of 2013 it is scheduled to conduct Gramasabha / public hearing in the following villages as detailed below:

Sl No.	Mandal	Village	Venue	Date	Timing
1	Tirumalgiri	Thokatta	Chinna Thokatta Community Hall, beside Anantaiha Timber Depot, SN Colony, Tirumalgiri Mandal.	27.02.2025	11-30 AM
2		Seetharampur			
3		Bowenpally			

In view of the above, it is requested to make necessary logistics arrangements at the venues.
Yours faithfully,
For Additional Collector, Rev./ Administrator for Land Acquisition Project, NH-44, Hyderabad District.
Copy submitted to the Collector, Hyderabad District for favour of kind information.
2 / 2

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

భక్తిశ్రద్ధలతో స్వామివారికి భక్తుల ఉపవాసాలు

మెదక్ ఫిబ్రవరి 26(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారం రంగంపేట వరిగుంతం చిన్నగనాపూర్ పైతర తుక్కాపూర్ తదితర గ్రామాలలో మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివాలయాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.రంగంపేట శివాలయంలో భక్తులు శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.కొల్చారం వీరభద్ర భద్రకాళి రుక్మిణి విఠలేశ్వర విఘ్నేశ్వర శ్రీ ఆంజనేయస్వామి సంహిత ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుంచి అర్చనతో ప్రారంభమై సాయంకాలం ఆలయం ఆవరణలో వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com